



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5

శుక్రవారం 18 జూలై 2025


# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పల్లెబాట పట్టిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

- శెట్టూరు మండలం అనుంపల్లి లో పోలీసుల పల్లె నిద్రలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు
- జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాలలో ఆయా పోలీసుల పల్లెనిద్రలు



అనంతపురంఇ జూలై 17 (అనంత ప్రభ)

గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించాలని మరియు ప్రజల మధ్యకి పోలీస్ వెళ్లాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ "పల్లెనిద్ర" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శెట్టూరు మండలం అనుంపల్లిలో బుధవారం రాత్రి నిర్వహించిన పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొన్నారు.

ఆ గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి ... గ్రామంలో సోదర భావంతో మెలుగుతూ ప్రశాంతంగా ఎలా జీవించాలి, తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు

గ్రామస్తులకు జిల్లా ఎస్పీ గారు చేసిన సూచనలు, అవగాహనలు...

ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి వాటి బారిన పడకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలి అనే విషయాలను గురించి ప్రజలకు వివరించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు.

మహిళలు, చిన్నారులకు అండగా పోలీసు శాఖ ఉంటుంది. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ రూపొందించి అమలు చేస్తున్నామని... అందరు ఈ యాప్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఎవ్వరైనా వారిపట్ల అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధించినా, నేరాలకు పాల్పడినా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండడానికి పాటించవలసిన రోడ్డు భద్రత నియమాల గురించి... హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.

మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలు, వినియోగం, అక్రమ మద్యం, నాటు సారాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి. వీటి కట్టడి కోసం చట్టం గట్టిగా పని చేస్తుందని ప్రజలకు సూచించారు

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం. మద్యం మత్తులో వారు ఏదైనా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కనుక శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి అందించాలని... సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సి.ఐ వంశీకృష్ణ, ఎస్సై రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లు గ్రామాలను పాలకులు పట్టించుకోలేదు.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గంఇ జూలై 17 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని లిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు..తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి ముందుకు సాగారు.. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత పదేళ్లుగా గ్రామాలను పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని, ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యాలు లేకుండా గుంతల రహదారులతో ఇబ్బందులు పడ్డారని, నేడు వేపలపర్తి నుంచి బీటీపీ వరకు రహదారి నిర్మాణం చేస్తామని తెలిపారు.. రైలు కింద పడి చనిపోయిన జవాన్ వడ్డే లక్ష్మన్న కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, భార్యకు ఆర్థిక సహాయం యాభై వేల రూపాయలను అందజేశారు.. ఎస్సీ కాలనీలో హరిజన తిప్పేస్వామి గుండె చికిత్స చేయించుకున్న ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి యాభై వేలు రూపాయలు ఆర్థిక సాయం ఆందించి పింఛన్ మంజూరు అయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిసా-మని తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఎవరిది..?

- విద్యుత్ లైన్లతో 20 కి.మీ మేర పచ్చని చెట్లు తొలగింపుకు సిద్ధం
- ఆర్ ఎం బి రోడ్డు 125 అడుగులు ఉన్నా, చెట్లు మీదుగా విద్యుత్ లైన్
- పేరుకు మాత్రమే చెట్లు ప్రగతికి మెట్లు



కూడేరు, జూలై 17 (అనంత ప్రభ)

అనంతపురం నుండి బళ్లారి జాతీయ రహదారి మీదుగా కూడేరు వరకు దాదాపు 20 కిలోమీటర్ల మేర హడావిడిగా (హై టెన్షన్) లైన్లో ఏర్పాటుతో ప్రకృతిని సైతం లెక్కచేయకుండా ఎన్నో ఏళ్లగా రోడ్డు ప్రక్కన పెరిగినటువంటి చెట్లను విద్యుత్ లైన్ల పేరుతో చెట్లను తొలగించేందుకు విద్యుత్ కాంట్రాక్టర్లు సిద్ధం కావడంతో పర్యావరణం బాధ్యతారాహిత్యంగా మారుతోంది. దాంతో నష్టపోతున్నది అధికారులు కాంట్రాక్టర్లు కాదు దేశానికి అన్నం పెట్టే రైతన్న మాత్రం పూర్తిగా నష్టపోతున్నాడు. అధికారులు మాత్రం ఏమాత్రం పట్టి పట్టుకున్నట్లు వ్యవహరించడంతో విద్యుత్ లైన్ల కోసం యదేచ్ఛగా చెట్లను తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఒక ప్రక్క లక్షల, లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి ప్రభుత్వం మొక్కలు నాటుతా ఉంటే నూతన విద్యుత్ లైన్ల పేరిట కాంట్రాక్టర్లు విద్యుత్ స్తంభాలను నాటుతు రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి చెట్లను చెట్లను తొలగించేందుకు రంగం సిద్ధమైనట్లు స్పష్టంగా అర్థ-మవుతుంది. పర్యావరణన్ని కాపాడాలన్న అధికారులు మాత్రం పట్టి పట్టినట్లు గా వ్యవహరించడం చాలా బాధాకరమని ప్రజలు బహిరంగంగా ఒకరికి ఒకరు చర్చించుకుంటునట్లు సమాచారం, అయితే పర్యావరణ పరిరక్షణలో భాగంగా అధికారులు పలు సమావేశాల్లో (చెట్లు ప్రగతికి మెట్లు) అని చెప్పి ఊదరగొడుతున్నా ఆచరణలో మాత్రం సాధ్యం కాకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఒక పక్కన చెట్లు నాటుతా ఉంటే మరొక పక్క చెట్టును తొలగించే కార్యక్రమం చేపట్టడంతో ఉన్నతాధికారుల ఆశలు మాత్రం నీరు కారి పోతున్నాయి. దాంతో పర్యావరణ బాధ్యత ఎవరిది అనేది పూర్తిగా అర్థం కాకపోవడం గమనార్హం, జాతీయ రహదారి ఆర్ అండ్ బి స్థలం దాదాపు 125 అడుగులు ఉన్నా...కరెంట్ పోళ్లను దూరంగా (ప్రక్కకు) నాటకుండా చెట్ల మధ్యన విద్యుత్ స్తంభాలు నాటడం వల్ల పూర్తిగా పర్యావరణం దెబ్బతింటుంది. పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలి, మొక్కలు నాటాలని చెబుతున్న అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలు చేపట్టడం లేదు. దాంతో విద్యుత్ లైన్లో ఏర్పాటు తో జాతీయ రహదారి ప్రక్కన ఉన్నటువంటి పర్యావరణం ప్రకృతి చెట్లు పూర్తిగా నాశనం అవుతోంది

# సమస్య వినగానే స్పందించే ప్రభుత్వం అంటే ఇదే - హరీష్ బాబు



ధర్మవరంఇ జూలై 17 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి గౌరవనీయులు సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. పాదయాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పరిష్కార చర్యలు ప్రారంభించింది. సిద్దయ్యగుట్ట ప్రాంతంలోని ఓల్డ్ మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంగణం నుండి విషసర్పాలు వెలువడుతున్నట్టు అక్కడి నివాసితులు మంత్రి కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ప్రజల భద్రతను మొదటి ప్రాధాన్యంగా చూసే మంత్రి కుమార్ యాదవ్, సంబంధిత అధికారులకు తక్షణమే సూచనలు జారీ చేశారు, ఈ సందర్భంగా గురువారం ఉదయం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్, ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా అధికారులు ఆ ప్రదేశాన్ని తక్షణ శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదన్న లక్ష్యంతో ఆ ప్రదేశాన్ని ఒక చిన్న పార్క్‌గా అభివృద్ధి చేయడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సురక్షితమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేయడం కోసం అధికారులకు హరీష్ బాబు అనేక సూచనలు ఇచ్చారు. ప్రజల భద్రత మరియు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని హరీష్ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రి పాదయాత్ర కేవలం సందర్శన స్థాయిలో నిలకడపడకుండా, ప్రజల సమస్యలు నేరుగా విని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఒక ప్రజానుకూల మాదిరిగా నిలుస్తోంది. ప్రజల విశ్వాసానికి తగ్గట్టు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యను చురుకుగా పట్టుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తోందని, ధర్మవరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని హరీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఓబులేష్, ఓం ప్రకాష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దళితుల పైన దాడులు అపాలి భారతీయ భీమ్ సేన కమిటీ అధ్యక్షులు జైభీమ్ రామాంజనేయులు



అనంతపురంఇ జూలై 17 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల పైన. ఎస్సీ ఎస్టీ ల పైన జరుగుతున్నటువంటి దాడులను ఖండించడానికి అత్యవసర సమావేశ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. బి.బి.ఎస్. వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేసు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు వి ఎచ్ పి ఎస్ కొప్పలకొండ పుల్లన్నలి వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ భారతదేశానికి 78 సంవత్సరాల స్వతంత్రం వచ్చినా కూడా నేటికీ ఎస్సీల పైన ఎస్టీల పైన దళితులపైన కులవిక్ష మరియు దుర్జన్నపరమైన దాడులు దీనికి నిదర్శనం కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం మాకోడికి గ్రామం నందు మొహరం వేడుకల్లో కుల వివక్ష దాడి మరియు రాప్తాడు నియోజకవర్గం ఏడుగురాళ్లపల్లిలో సామూహిక అత్యాచారం. ధర్మవరం నియోజకవర్గం సుబ్బారావు పేట గ్రామంలో తప్పెట కొట్టానందుకు ఎస్సీ కుటుంబంపై దాడి. పిఠాపురం నియోజవర్గం మలం గ్రామం నందు సామూహిక కుల బహిష్కరణ. సింగనమల నియోజకవర్గం కల్లూరు గ్రామం నందు మొహరం వేడుకల్లో గొడవలు ఆలూరు నియోజకవర్గం దళిత లీడర్ లక్ష్మీనారాయణ ను హత్య నార్పల మండలం రంగాపురం దళిత లీడర్ పుల్లప్పపై హత్యా ప్రయత్నం. తిరుపతి మోహన్ బాబు కాలేజీలో ఎస్సీ విద్యార్థిపై కుల వివక్ష దాడి. చంద్రగిరి మండలంలో ఎస్సీ కుటుంబంపై దాడి. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితిలు బడుగు బలహీనవర్గాల పైన నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి 78 సంవత్సరాల పాలకవర్గాలు కుల నిర్మూలలు చేయలేకపోతే ఈ పాలకవర్గాలు అవసరమా అలాగే ప్రజా ప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులు కలెక్టర్లు ఎస్పీలు ఎమ్మార్వోలు జిల్లాల వారీగా గ్రామాల వారిగా అవేర్నెస్ కల్పించుకోగా ఉన్నత వర్గాలకు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారు. అలాగే ఈ పాలకవర్గాలు పేద వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ విభజించు పాలించు అనే విధంగా గొడవలు సృష్టిస్తున్నారు తప్ప ఏమాత్రం మార్పు తేవకపోవడం చాలా బాధాకరమని అలాగే 85% ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వాటాను సంపదలను 15% శాతం లేని వర్గాలు భారతదేశ సంపదలను అంతా అనుభవిస్తూ పేద వర్గాల పైన దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ అలాగే ఈ పాలకవర్గాలు ఉన్నతాధికారులు దళితులపై జరుగుతున్న దాడులపై ఇప్పటికైనా స్పందించి పై వర్గాల ప్రజల్లో చట్టాల పైన అవగాహన కల్పించి. దాడులకి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ప్రజాసంఘాలన్నీ ఉమ్మడిగా ఏర్పడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఉద్యమాలు చేపడుతామని ఈ సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ కన్నుంపల్లి రమేష్ భారతీయ భీమ్ సేన రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ రవి నారాయణ సింగనమల నియోజకవర్గం అధ్యక్షులు కణంపల్లి ఓబులపతి తదితరులు పాల్గొన్నారు

# కుల దురంకారముతోనే కారంచేడు దారుణ హత్యలు కారంచేడు నెత్తుటి గాయానికి నలభై ఏళ్ళు.. సాకే హరి




ఉరవకొండఇ జూలై 17 (అనంత ప్రభ)

ఉరవకొండ నేడు కుల దురంకారముతోనే కారంచేడు దళితులను ఊచకోత కోశారని మానని గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరిమరియుమల్లెల జగదీష్ చాభాల పంచాయతీ సర్పంచ్ పేర్కొన్నారు.గురువారం ఉరవకొండ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కారంచేడు మృత వీరులకు ఘనంగా జేఏసీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సాకే హరి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ.. 1985 జూలై 17న ప్రకాశం జిల్లా చీరాల సమీపంలోని కారంచేడు గ్రామంలో అగ్ర కులస్తులు ఏడు మంది మాదిగలను ఊచకోత కోసి నిర్దాక్షిణ్యంగా చంపివేశారన్నారు. దారుణ హత్యలను దేశవ్యాప్తంగా ఆందోళన,నిరసన జ్వాలలతో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారన్నారు.దళితులకు చెందిన మంచినీళ్ళ బావి దగ్గర అగ్రకులస్తుడు బర్రెను కడిగి నీళ్లను అపరిశుభ్రం చేస్తున్నారని దళిత మహిళ అడిగినందుకు ఓర్చుకోలేని అగ్ర కులస్తులు మూకుమ్మడిగా మాదిగ వాడపై కత్తులు, బరిసెలు, కొడవళ్ళు,గొడ్డలతో దాడి చేసి బీభత్సం సృష్టించి నరమేధం సృష్టించారన్నారు. నరమేధానికి నలభై ఏళ్ళు నిండాయని నెత్తుటి గాయం ఎప్పటికీ మాయనదని దళిత మృతవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వేచ్ఛ,సమానత్వ హక్కులను కాపాడుకోవడానికి ముందుకు పోతామన్నారు.మొహరం పండుగ వేడుకల్లో అనేక చోట్ల దాడులు దౌర్జన్యాలు జరిగిన కేసులు కూడా నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సీపీఐ చనరాయుడు.ఏమ్మార్పిస్ రాయంపల్లి సోము.రాజ శేఖర్.వెలి గొండ ఓబన్న.పాల్తూరు ఆనంద్ రాజు.బండారు సురేష్ బాబు.లత్త వరం చంద్ర శేఖర్.మోపిడి వన్నూరు స్వామి.యల్లప్ప.చాబాల అశోక్.భార్గవ్. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న అధికారులను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



యాడికి, జూలై 17 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు బదిలీపై వెళు_న్న పలువురు అధికారులను ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ కార్యాలయం నందు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఎం కే సూర్యనారాయణ, నలుగురు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు 12 మంది గ్రామ సర్వేయర్లు బదిలీపై వెళ్తున్న వీరిని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యాడికి మండలంలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బదిలీపై వేరొక ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు వెళ్తున్న అందరికీ అభినందనలు తెలుపుతూ, విధి నిర్వహణలో వారితో కలిసి పని చేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ ఐ కృష్ణయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన టిడిపి నాయకులు



యాడికి, జూలై 17 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని గుత్తి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్యతో కలసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, పరిమి చరణ్, రవి కుమార్ రెడ్డి, చలమారెడ్డి, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహా చౌదరి, దడియాల ఆది, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన లయన్స్ క్లబ్



యాడికి, జూలై 17 (అనంతప్రభ)
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి చదువుతున్న క్రిష్టిపాడు గ్రామానికి చెందిన విద్యార్థినికి ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున రాయలచెరువు లయన్స్ క్లబ్ వారు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా ఏమైనా సమస్య వస్తే మేము ఉన్నాం అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి, రవి ప్రసాద్ సత్యనారాయణ కులశేఖర్ నాయుడు ఇస్మాయిల్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## బాధితునికి ఇరవై వేల ఆర్థిక సాయం అందించిన చవ్వా గోపాల్ రెడ్డి



యాడికి, జూలై 17 (అనంతప్రభ)
యాడికి మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామానికి చెందిన నబి రసూల్ యాడికి విద్యుత్తు కార్యాలయంలో కాంట్రాక్టు వర్కర్ గా పనిచేస్తుండేవాడు. గత కొన్ని రోజుల కిందట వేములపాడు గ్రామంలో విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి దెబ్బలు తగిలి, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నబి రసూల్ కు క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి 20000 ఆర్థిక సహాయం చేశారు.

## జూ.క. విద్యార్థినులు జిల్లా యోగా పోటీలకు సిద్ధం నాగమల్లి ఓబులేసు.. యోగా మాస్టర్



ఉరవకొండ, జూలై 17 (అనంతప్రభ)
ఆగస్టు 3వ తేదీన జిల్లా స్థాయిలో యోగా పోటీలు నిర్వహిస్తున్నారు.
ఈ నేపథ్యం లో జూనియర్ కళాశాల విద్యార్థినులకు యోగా మాస్టర్ నాగామల్లి ఓబులేసు తధనుగుణంగా శిక్షణ ఇస్తున్నారు.
అసోసియేట్ ఆఫ్ యోగ ఇన్ ఉరవకొండ (ఆయుర్) సంస్థ తరపున శిక్షణ ఇస్తున్నారు..
ప్రిన్సిపల్ షాషావలి ప్రత్యేక చొరవతో జూనియర్ బాలికల కళాశాల లో జులై 17వ తేదీ నుంచిఆగస్టు రెండవ తేదీ వరకు 15 రోజుల బాటు, రోజు సాయంకాలం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు 12 రకాల అభ్యసనాలపై శిక్షణ ఇస్తున్నారు

## యాడికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చలమారెడ్డి బాధ్యతల స్వీకరణ





యాడికి, జూలై 17 (అనంతప్రభ)
యాడికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా శ్రీ జి చలమారెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వేలూరి రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చలమారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ఈ పదవిని నాకు ఇచ్చినందుకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గారికి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పరిమి చరణ్, మద మంచి శివ, రవి కుమార్ రెడ్డి, నీలకంఠ, నరసింహా చౌదరి, దడియాల ఆది, రాఘవ, శ్రీహరి, పేరం రవి, సొసైటీ సభ్యులు మనోహర్ చౌదరి, ఓబులేసు మరియు పలువురు గ్రామస్తులు కొత్త చైర్మన్ చలమారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన సింగల్ విండో అధ్యక్షుడిగా గుర్రం లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ



శింగనమలఇ జూలై 17 (అనంత ప్రభ)
శింగనమల మండలంకేంద్రం సొసైటీ ఆఫీస్ లో నూతన సింగల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుర్రం లక్ష్మీనారాయణ
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నర్సా నాయుడు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి తనపై నమ్మకం ఉంచి సింగల్ విండో అధ్యక్షులు పదవి అప్పజెప్పినందుకు రైతులకు ప్రజలకు న్యాయం చేస్తామన్నారు తెలుగుదేశం పార్టీ జండా మోసినందుకు తనకు మంచి అవకాశం కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు
సొసైటీ అధ్యక్షుడి గుర్రం లక్ష్మీనారాయణ సొసైటీ డైరెక్టర్ ముంత లక్ష్మి సొసైటీ డైరెక్టర్ బండి బాలరాజు నియా-మకుల యారు ఈరోజు సొసైటీ ఆఫీస్ లో తొలి సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూల పుష్పాలతో శాలబాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ మాజీ ఆదినారాయణ.మాసుల చంద్రమోహ సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్, నాగమణి. చిన్న అక్బర్ ముండి పోగుల ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటిని ఎఫ్ సి ఆర్ ఎ, ను రెన్యువల్ చేయాలంటూ పోస్ట్ కార్డుల ఉద్యమం



కూడేరుఇ జూలై 17 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు కస్తూరి గాంధీబా (కేజీబీవీ)పాఠశాల నందు పాఠశాల నందు గురువారం రోజున ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే రెన్యువల్ చేయాలంటూ ఆయా పాఠశాల విద్యార్థి విద్యార్థినిలు పోస్ట్ కార్డు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ వినతిని పంపించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆర్ డి టి సేవలను నిలుపుదల చేసిన విషయం అందరికీ తెలిసిందే దాంతో ఆర్డిటి సేవలు జిల్లా వ్యాప్తంగా ఆగిపోవడంతో ప్రజల ఇబ్బందులకు గురవుతున్నట్టు వారి ఆరోపించారు. వెంటనే ఆర్డిటి సేవను కొనసాగించాలంటూ లేక ద్వారా ఉద్యమ రూపంలో విద్యార్థి విద్యార్థినీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిని అందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న, నారాయణపురం ముత్యాలు, సిబిటి నారాయణపురం మారెన్న, కరుట్లపల్లి ముత్యాలు, ఆర్డిటి మాజీ కరుట్లపల్లి అక్కమ్మ, జయపురం సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.


## పల్లెల్లో 1.20 కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గంఇ జూలై 17 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం లోని వేపులపర్తి నుంచి పోలేపల్లి వరకు నాబార్డ్ నిధులు 1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమెలి నేని సురేంద్రబాబు గురువారం భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు మ-రమ్మతులు లేక గుంతలు పడిన రోడ్డులోననేచాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని అయితే నేడు అటువంటి సమస్యకు విముక్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇటువంటి దుర్భర స్థితిలో ఉన్న రోడ్డు మరమ్మత్తులు క్రొత్తగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు అందులో భాగంగానే ఈ భూమి పూజ చేయడం జరిగిందని త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## సొంతనిధులతో సీతా రామస్వామి దేవాలయంలో దూప దీప నైవేద్యం, రంగులు వేస్తున్న అర్చకుడు





కళ్యాణదుర్గంఇ జూలై 17 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి శ్రీసీతారామ స్వామి ఆలయ అర్చకుడు వారం క్రితం కలప మొక్కళ్ళు తొలిగిస్తూ కన్పించాడు మళ్ళీ ఈరోజు గుడికి రంగులు వేస్తూ కన్పించాడు ఏమిది రంగులు ఎవరైనా ఇప్పించారా అని అడిగితే తాను లేదండి సొంతంగా నాజీతం నుండి ఖర్చు పేట్టి కోడుతున్నఅన్నమాటలు విన్న
చాలామందిని చుస్తుంటాం ఆలయాల్లో ఇ మండలం లో ఒక అర్చకుడు తను అపాయింట్ అయినప్పటికీ నుండి ఇప్పటి వరకు గుడితీసిందే లేదంట విన్నాము ఇలాంట వారుఉన్న ఈరోజుల్లో తాను రోజు పూజాచేస్తే చాలు అనుకొంటాము కానీ ఈయనకు వచ్చే జీతం లోనే పండగలు వస్తేవచ్చేభక్తదులకు ప్రసాదాలు ఇస్తున్నారు వారం వారం భజన కార్యక్రమం వారికీ ప్రసాదాలు రోజు స్వామివారికి నైవేద్యంఇతన్ని చుస్తుంటే చాలసంతోషంగా ఉంది
ఇతని మాటలు కానీ ఇతని పనులుకాని తనను చూసి ఇతరులు ఆచరించి దేవాలయాను దేవాలయ ప్రతిష్టను నిలుపుతారని ఆశిస్తున్నాము

## సింగనమల బాలికల వసతి గృహంలో సమస్యలు పరిష్కరించండి:ఎస్ ఎఫ్ ఐ



శింగనమలఇ జూలై 17 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో ఉన్నటువంటి బాలిక వసతి గృహంలో నీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు. వసతి గృహం చుట్టూ ముళ్లపదలు ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా గత రెండు రోజుల నుంచి నీటి వసతి లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాలికలు తెలియజేస్తున్నారని సమస్య పరిష్కరించే విధంగా అధికారులు చొరవచూపాలని కోరుతున్నారు. బాలికల వసతి గృహం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని ఈ సమస్యలన్నిటిని వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలనిభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాం.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



అనంతపురంఇ జూలై 17 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని ఎంపీ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలను పంపిణీ చేశా-రు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సకల వనజ, జోగి జయమ్మ, ఎన్.మహమ్మద్ గౌస్, తలారి మణికంఠ, కీర్తిశేషులు బేధడాలా నారాయణ రెడ్డి (బి.శ్రీరామ్ రెడ్డి) మరియు ఎక్కలూరి మమతకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10,06,316 రూపాయలకు సంబంధించిన చెక్కలను ఎంపీ పంపిణీ చేశారు.
– ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక, అనేక రకాలుగా మానసికంగా, ఆర్థికపరంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహాయం అందిస్తానని చెప్పి, ఈరోజు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశామని తెలిపారు. మాకు మరియు మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు

## నాగిరెడ్డిపల్లి లో ఘనంగా మొహరం వేడుకలు



కూడేరు, జూలై 17 (అనంతప్రభ)
కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి. నాగిరెడ్డిపల్లి గ్రామం నందు మొహరం వేడుకలు గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా నిర్వహించారు. మొహరం వేడుక సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామం యందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడేరు పోలీసులు సిఐ రాజు పర్యవేక్షణలో వారి సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం పెద్దసరికత్తి, పానకాలతో భక్తులు పీర్ల స్వాములకు మొక్కులు తీర-్చుకున్న అనంతరం అగ్ని గుండాన్ని వెలిగించారు, పీర్ల దేవుళ్ళు ముఖ్యమైన వారు వన్నూరు స్వామి, లాల్ స్వామి, కుల్లాయి స్వామి,. పీర్ల దేవుళ్లకు మొక్కులు చెల్లించి, పీర్ల స్వాములకు సమర్పించారు,. గురువారం పీర్ల దేవుళ్ళు జిలదికి గ్రామ పురవీధుల గుండా తప్పట్లు. నేల తాళాలతో ఊరేగింపు చేపట్టారు, మొహరం పండుగ కార్యనిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, పోలీసులకు ఇచ్చిన హామీ ప్రకారంగా ప్రశాంతముగా మొహరం వేడుకలు నాగిరెడ్డిపల్లి గ్రామం యందు ప్రశాంతంగా జరిగాయి

## ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు



ఉరవకొండ, జూలై 17 (అనంతప్రభ)
పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. దుకాణాలలో నిలువలకు మించి స్టాక్ గుర్తించారు. విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడుల్లో సుమారు, రూ ఆరు కోట్లు విలువగల మందులను, ఎరువులను అమ్మకాలు నిలిపివేశారు. పట్టణంలో కాలం చెల్లిన పురుగుల మందులు ఎరువులు విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ లురావడంతో దాడులు నిర్వహించారు.

## ఆవులెన్న లో చిరుత సంచారం

బెలుగుప్ప, జూలై 17 (అనంతప్రభ)
బెలుగుప్ప మండలం ఆవులెన్న గ్రామంలో అడవులలో చిరుత సంచారం చేస్తున్నట్లు రైతులు తెలిపారు. రైతులు సాగుచేసిన పంట పొలాల్లో చిరుత సంచారం చేసినట్లు పాదాలు గుర్తించారు. గత రెండు రోజులుగా చిరుత సంచారంతో గ్రామస్తులు పంటపొలాలకి వెళ్లడానికి భయం చెందుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు చిర-ుతను గుర్తించి వల్లద్వారా పట్టివేయాలని రైతుల కోరుతున్నారు.

# 18వ తేదీ నుండి గ్రామ సభలు నిర్వహించండి



పుట్టపర్తి, జూలై 17 (అనంతప్రభ)

పి4 కార్యక్రమాన్ని ప్రధానంగా తీసుకొని గ్రామ సభలలో బంగారు కుటుంబాలను, మార్గదర్శలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పి4 కార్యక్రమంపై, బంగారు కుటుంబాలు, మార్గదర్శకులు గుర్తింపు అంశంపై ఆర్డిఓ లతో, సచివాలయ సిబ్బంది తో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి బంగారు కుటుంబాలను, మార్గదర్శలను గుర్తించాలని అన్నారు.

బంగారు కుటుంబాలు ఎన్ని ఉన్నాయని, ఎన్ని అర్హత లేనివి ఉన్నాయని గుర్తించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బంగారు కుటుంబాల నమోదు, డిలేషన్స్ జాగ్రత్తగా చేయాలని చెప్పారు. గ్రామంలో ఎంత జనాభా ఉన్నది తెలుసుకొని బంగారు కుటుంబాలను గుర్తించాలన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై మానిటరింగ్ చేయాలని అన్నారు. పి4 కార్యక్రమాన్ని ప్రధానంగా తీసుకొని విజయవంతం చేయాలని అన్నారు

# విష జ్వరాల నివారణకు వేగవంతమైన స్పందన - డి.చర్లపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు


- ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం వెంటనే స్పందన.
- డి.చర్లపల్లిలో విష జ్వరాలపై వైద్యశాఖ అప్రమత్తం
- గ్రామంలో ఫ్రైడే డ్రై డేపై అవగాహన - ఇంటింటా లార్వా సర్వే.
- ప్రజల కోసమే ప్రభుత్వం - వైద్యశిబిరంతో గ్రామంలో వైద్య సేవలు.
- ఫ్రైడే డ్రై డే పాటించండి %-% జ్వరాలకి చెక్ పెట్టండి.



బత్తలపల్లిఇ జూలై 17 (అనంత ప్రభ)

సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల పరిధిలో ఉన్న డి.చర్లపల్లి గ్రామంలో ఇటీవల విష జ్వరాలు (డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు) కేసులు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. అరుణ్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి, అత్యవసర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకసారి నీటి తొట్టెలు, డ్రమ్ములను ఖచ్చితంగా శుభ్రపరిచి ఆరబెట్టాలని సూచించారు. నీరు నిల్వ ఉంచే అన్ని భద్రతా ఏర్పాట్లు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ఇంటింటా లార్వా సర్వే, జ్వర సర్వే నిర్వహించి, ఫ్రైడే డ్రై డే అనుసరణ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు దోమతెరల వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పలు చోట్ల ప్రజలు వారం రోజులకంటే ఎక్కువ సమయం నీరు నిల్వ ఉంచుతుండటంతో దోమల లార్వా వృద్ధి చెంది ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, దోమల నియంత్రణ చర్యల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రతపై కూడా గ్రామ సచివాలయ సెక్రటరీకి అధికారికంగా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వైద్యాధికారి డా. అరుణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, హెల్త్ ప్రొవైడర్ శ్రీదేవి, ఆరోగ్య కార్యకర్త డేవిడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ సీఎండీ సంతోషరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి




అనంతపురం, జూలై 17 (అనంతప్రభ)

తిరుపతిలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ కార్యాలయంలో సీఎండీ సంతోషరావును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. నగరంలో కొన్ని చోట్ల అదనంగా సబ్ స్టేషన్లను నిర్మించాల్సి ఉందన్నారు. ఇప్పటికే స్థల సేకరణ కూడా చేస్తున్నామని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే నూతన ట్రాన్స్ ఫార్మర్లు కూడా రూరల్ పరిధిలో ఎక్కువగా అవసరం ఉందన్నారు. వాటిని కూడా మంజూరు చేయాలని కోరారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వాటిని పూర్తిగా మార్చాల్సి ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సీఎండీ సంతోషరావు సానుకూలంగా స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్ఈతో మాట్లాడి వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు

# మొహరం పండగలో దాడి చేసినటువంటి వారిని వెంటనే రిమాండ్ పంపాలి
## జై భీమ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు డిమాండ్



అనంతపురంఇ జూలై 17 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాచెట్టూరు మండలం మా కోడి గ్రామంలో గంగాధర్ అనే దళిత యువకుడ్ని మూకుమ్మడిగాఆ గ్రామానికి చెందిన బీసీ కులాలు వారు దళితుడు మా కన్నా ముందు గుడిలోకి పానకాలు తీసుకువెళ్లినాడని మాదిగ నా కొడకా అంటూ దాడి చేయడం జరిగింది.

ఇంతవరకు అనంతపురం జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు ఆ గ్రామానికి సందర్శించకపోవడం చాలా బాధాకరమైన అంశం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

ఎస్సీ ఎస్టీల వారి పైన ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు 24 గంటల లోపు జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ గారు ఆ గ్రామానికి వెళ్లి సందర్శించి బాధితులకు భరోసా కలిగించాలని శాంతిభద్రతలు కాపాడాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు ఉన్నప్పటికీ ఆ చట్టాన్ని పూర్తిగా జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ గారు తుంగలో తొక్కుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

బాధితులను పరామర్శించే టైము కూడా జిల్లా కలెక్టర్ గారికి ఎస్పీ గారికి లేదా. అంటే ఎస్సీ ఎస్టీల పైన ఎందుకు కుల వివక్షత చూపుతున్నారోజిల్లా కలెక్టర్ గారు ఎస్పీ గారు సమాధానం చెప్పాలి!!

ఇలాంటి దాడులను కూడా కొంతమంది పోలీసులు దళితుల పైన దాడులు జరిగినప్పుడు రాజకీయ రంగులు పులిమి కేసులు కట్టకుండా నీరుగారుస్తున్న పరిస్థితిని కూడా అనంతపురం ఉమ్మడి జిల్లాలో స్పష్టంగా కనబడుతున్నది

దళితులంటే అధికారులకు ఎందుకు చిన్న చూపు కులవేక్షిత అంటరానితనం అస్పృశ్యత చూపిస్తున్నారని అనుకోవచ్చా

ఒక్క సంఘటన పైన కూడా జిల్లా కలెక్టర్ గారు ఎస్పీ గారు స్పందించకపోవడంలో కారణమేమిటో చేత పత్రం విడుదల చేయాలి ప్రస్తుతం జిల్లాలో లాండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా తెలియజేస్తూ...

ఇట్లు జై భీమ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు

# ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో
## హెూం మంత్రి అమిత్ షా కి విద్యార్థుల చేత600 పోస్ట్ కార్డులు




ఉరవకొండ, జూలై 17 (అనంత ప్రభ)

ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 600 పోస్ట్ కార్డులను వ్రాయించడం జరిగింది ఈరోజు దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగా గోపాల్ మాట్లాడుతూ ఈరోజు ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్ధించండి అనే నినాదంతో రిక్వెస్ట్ లెటర్ మన దేశ హెూం మంత్రివర్యులు శ్రీ అమిత్ షా గారికి లెటర్ రూపకంగా విజ్ఞప్తులు చేస్తు వ్రాయించడం జరిగింది. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధించి పేద ప్రజలను కాపాడవలసినదిగా కోరుచున్నాము, అని మాట్లాడడం అయినది ఈ కార్యక్రమాన్ని దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి నియోజకవర్గ కన్వీనర్ లత్తవరం చంద్రశేఖర్,ఆర్డిటి ఉపాధ్యాయుల అధ్యక్షుడు చికలగురికి మారెన్న సమన్వయకర్త ఆనంద రాజు చాబాల సర్పంచ్ జగదీష్, ప్రవీణా,సునయన తదితరులు పాల్గొనడం జరిగింది

# ఏపీ ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం లో పాల్గొన్న
## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు





రాప్తాడు, జూలై 17 (అనంతప్రభ)

కుంట్టుమద్ది రాష్ట్ర అధ్యక్షులు ఇరు రాష్ట్రాల సమన్వయకర్త శ్రీ పేరు పోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు మాదిగల మహెూద్యమ సభ ఏపీ ఎమ్మార్పీఎస్ సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పత్రికా విలేకరుల తో మాట్లాడుతూ కారం చెడు నరమేధానికి 40 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ లక్ష్యంగా మూడు దశాబ్దాల పోరాటంలో భాగంగా ఎస్సీ కమిషన్ ప్రకారం అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో ఆర్డినెన్స్ వల్ల మాదిగలకు అన్యాయం జరిగిందని మాదిగలకు మాలలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అనంతపురం సత్యసాయి జిల్లా నాయకులు రాచేపల్లి రామంజి పరిగి మద్దిలేటి పెనుగొండ నరసింహుడు తాడిపత్రి శీల తదితర నాయకులు పాల్గొన్నారు




# జిల్లా కలెక్టర్ కు విడపనకల్ తాసిల్దార్ తప్పుడు భూ సమాచారం



ఎండార్స్ మెంట్

ఉరవకొండ, జూలై 17 (అనంతప్రభ)

అడిగిన సమాచారం ఒకటి ఇచ్చిన సమాచారం మరొకటి ఫిర్యాదుదారున్ని అధికారులు తప్పుదావ పట్టించిన వైనం.ఇది రెవెన్యూఅధికారుల మాయాజాలం.

అన్యాయం జరిగిందని దిద్దుబాటు చర్యలు తీసుకొని సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు ఫిర్యాదుదారున్ని తాసిల్దార్ తప్పు దోవ పట్టించడమే కాకుండా జిల్లా కలెక్టర్ ను సైతం బురిడీ కొట్టించి రెవెన్యూ అధికారులు మా-యాజాలం చేశారు . వివరాలు ఇలా ఉన్నాయి విడపనకల్ మండలం, వేలుపు మడుగు గ్రామం సర్వేనెంబర్ 332 డి లో ఉన్న భూమి 3.75 సెంట్లు సంబంధించిన వారసత్వ హక్కులు కలిగి ఉన్నారు. కొట్టాలపల్లి గ్రామనికి చెందిన కురువ లక్ష్మీనారాయణ భూ ఆధారిత రికార్డులతో సహ జిల్లా కలెక్టర్ కు 6/5/2025 తేదీన జరిగిన పీ జీ ఆర్ యస్ లో ఫిర్యాదు చేయడం అయినది. ఫిర్యాదుదారుడు 332 D సర్వేనెంబర్ లో విస్తీర్ణం గురించి తగా విషయంపై ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ భూమిని కొటాలపల్లి గ్రామానికి చెందిన మోదుపల్లి సాలమ్మ మనవడు మోదుపల్లి చంద్రబాబు రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసుకున్నారని ఆరోపించారు అడ్డుగోలుగా 09/09/2024, మ్యూటేషన్ జరిగిందని ఫిర్యాదీ దారుడు ఆరోపించారు అయితే విడపనకల్ తాసిల్దార్ భూమికి సంబంధించిన విషయంపై 332 D విస్తీర్ణం 3.75 లకు పైకి 1. 97 సెంట్లు భూమి అప్పట్లో మోదుపల్లి సుబ్బన్న గారి భార్య మోదుపల్లి సాలమ్మ కొట్టాలపల్లికి చెందిన బడుగోర్ల వనురప్ప భార్య నాగమ్మ రాయించు కొని రిజిస్టర్ చేసినట్లు తాసిల్దార్ ఇచ్చిన ఎండార్స్మెంట్లో పేర్కొన్నారు.

నిజానికి ఫిర్యాదారుడు ఇచ్చిన ఫిర్యాదులో 332 సర్వే నంబర్ల కు సంబంధించిన తాసిల్దారు ఇంద్రజాలం ప్రదర్శిస్తూ 332%ణ% సమాచారం తప్పుగా ఇచ్చారు 1.97 ఎకరాల బదులు ఎకరా 87 సెంట్ల భూమి ఉందని తప్పుడు సమాచారం ఇచ్చారు డాక్యుమెంట్ నెంబర్ 1192/1982 తేదీ, 13,08,,1982 పరిశీలిస్తే 1.97 ఉంది మరి 1.87 ఉన్నట్లు రికార్డులు పరిశీలించకుండా తప్పుడు సమాచారం జిల్లా అధికారులకు అందించడంలో తాసిల్దార్ మతలబు ఏమిటో అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్న?!, 332%ణ% సమాచారం ప్రకారం చూస్తే ఎలాంటి రికార్డులు పరిశీలించకుండా , 1.97 ఎకరాలకు బదులు 1.87 అని ఎకరాల తప్పుడు సమాచారం ఇచ్చాడు ఫిర్యాదుదారున్ని ప్రకారం ఎకరా 87 1/2 ఉండగా తికమక అసంబద్ధంగా సమాచారము ఇచ్చి ఫిర్యాదీ దారున్ని ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు పైగా నిజా, నిజాలు పరిశీలించకుండా రికార్డులో ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా పేర్కొన్నారు ఆర్డీవో ఎదుట అప్పీలు దరఖాస్తు చేసుకోవాలని విడపనకల్ తాసిల్దారు ఇచ్చిన ఎండార్స్మెంట్లో పేర్కొన్నట్లు బాధిత ఫిర్యాదు దారుడు

ఏ కరవు పెట్టారు. తప్పుడు సమాచారం అటు ఫిర్యాదుదారునికి ఇటు జిల్లా కలెక్టర్ ను తప్పదోవ పట్టించే విధంగా వ్యవహరించిన తాసిల్దార్ పై ఉన్నత అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత ఫిర్యాదీ దారుడు లక్ష్మీనారాయణ విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు జిల్లా కలెక్టర్ స్పందించినా స్థానిక తాసిల్దార్ ప్రజా సమస్యల వేదికలో సమస్యలపట్ల స్పందించడం లేదు తద్వారా సమస్యల పరిష్కారం లక్ష్యం నెరవేరటం లేదని పలువురు లబ్దిదారులు విమర్శలు గుప్పిస్తున్నారు

# హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులకు కృష్ణా జలాలు విడుదల.



ఉరవకొండ, జూలై 17 (అనంతప్రభ)

నందికొట్కూరులో నీటి వినియోగదారులతో సమావేశమైన సీఎం చంద్రబాబు.

సీమకు నీళ్లివ్వడంతో వచ్చే ఆనందం, తృప్తి నా జీవితంలో మరిచిపోలేను.

నేను ఈ ప్రాంతంలో పుట్టాను.. సీమ రైతుల కష్టాలు.. ఇక్కడి కరవు పరిస్థితులు నాకు తెలుసు.

పశువులకు గ్రాసం కూడా దొరకని దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయి.. ఆ రోజుల్లో రైళ్లల్లో పశు గ్రాసం తెప్పించాం.

రాయలసీమ చరిత్ర తిరగరాయాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్.

రాయలసీమకు నీళ్లు రావన్నారు.. రాజకీయాలు చేశారు.. పెత్తందారులు ఉన్నారు.

రాయలసీమ బాగు కోసం టీడీపీ మినహా మిగిలిన నేతలెవ్వరూ ఆలోచన చేయలేదు.

రాయలసీమ ప్రాజెక్టులకు నాందీ పలికింది ఎన్టీఆరే.

రాయలసీమకు నీళ్లిచ్చిన తర్వాతే చెన్నైకు నీళ్లిస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్టీఆర్.

554 కిలో మీటర్ల మేర హంద్రీ-నీవా కాల్వలను విస్తరించడం అసాధ్యం అని అందరూ అన్నారు.

కాల్వల విస్తరణ చేయకుంటే చివరి భూములకు నీరందదు.

ఆ భూములకు నీరందించేందుకు రూ.3890 కోట్లు కేటాయించి విస్తరణ పనులు చేపట్టాం.

ఇప్పుడు ఫేజ్-1కు నీళ్లిచ్చాం.. మరో 15 రోజుల్లో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేసేస్తాం.. చివరి భూములకు నీరందిస్తాం.

నా సంకల్పానికి ప్రజా ప్రతినిధులు.. అధికారులు.. రైతులు.. అందరూ సహకరించారు.. గ్రేట్ జాబ్.. బిగ్ కంగ్రాచ్యులేషన్స్.

కృష్ణగిరి, అనంతపురం, జీడిపల్లి, పీఏబీఆర్ వంటి ప్రాజెక్టులకు నీరు అందుతుంది.

నాకు సవాళ్లు కొత్త కాదు.. అసాధ్యమనుకున్న పనులను పూర్తి చేయడాన్ని నేను సవాలుగా తీసుకుంటాను

# నేడు డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



అనంతపురం, జూలై 17 (అనంతప్రభ)

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు

AP 4PG 18 07 2025 FRIDAY qxp_Layout 1 18-07-2025 05:44 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మొటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com